GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం19-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## ప్రజల ప్రాణాలతో చెలగాటం..

# రాఘవేంద్ర హోటల్ నిర్లక్ష్యానికి పరాకాష్ట!

అధికారుల అండతోనే ఈ ఆగడాలా?

**ఆదిభట్ల(క్రైమ్ మిర్రర్):**

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళపల్లిలో ఉన్న 'రాఘవేంద్ర హోటల్, యాజమాన్యం ప్రజల ప్రాణాలతో బహిరంగంగానే చెలగాటమాడుతోంది. తాజాగా ఈ హోటల్‌లో విక్రయించిన బట్టర్ మిల్క్ లో ఈగలు ప్రత్యక్షమవ్వడం, స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ కలుషిత మజ్జికను తాగిన పలువురు తీవ్ర అస్వస్థతకు గురై, వాంతులు చేసుకోవడంతో వారిని తక్షణమే చికిత్స నిమిత్తం, లిమ్స్ ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. ఈ దారుణ సంఘటన రాఘవేంద్ర హోటల్ యాజమాన్యం యొక్క బరితెగింపును, నిర్లక్ష్యాన్ని మరోసారి బట్టబయలు చేసింది.

**గతంలో హెచ్చరించిన క్రైమ్ మిర్రర్..మారని నైజం.**

రాఘవేంద్ర హోటల్‌లో జరుగుతున్న ఆహార నాణ్యతా లోపాలు, కల్తీ, అపరిశుభ్ర వాతావరణంపై గతంలోనే 'క్రైమ్ మిర్రర్' అనేక పరిశోధనాత్మక వార్తా కథనాలను ప్రచురించి, ప్రజలను అధికారులను హెచ్చరించింది. అయినప్పటికీ హోటల్ యాజమాన్యంలో ఎటువంటి మార్పు రాలేదు సరి కదా, తమ అక్రమాలను, తప్పులను సమాజం ముందు ఉంచినందుకు 'క్రైమ్ మిర్రర్' పత్రికపై, ప్రతినిధులపై సదరు హోటల్ నిర్వాహకులు కక్షగట్టారు. నిజాలను వెలికితీసినందుకు పగను పెంచుకుని, తమ తప్పులను సరిదిద్దుకోవాల్సింది పోయి, సమర్థించుకునే ప్రయత్నం చేయడం వారి అహంకారానికి అద్దం పడుతోంది.!



2లో

## లారీల నుండి మొక్కజొన్న బస్తాలు దిగుమతి సకాలంలో చేయుటకు చర్యలు తీసుకోవాలి

- కొనుగోలు కేంద్రాల్లో నుంచి మొక్కజొన్న బస్తాలు ఎగుమతి సత్వరమే పూర్తి చేయాలి
- రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి రైతులు వినతి
- దిగుమతి లో జాప్యం లేకుండా చర్యలు
- కొనుగోలు కేంద్రాల్లో నుంచి సిరీయల్ ప్రకారం బస్తాలు తరలింపు కి కలెక్టర్ హామీ

8లో



## పర్యాటక కేంద్రంగా ముత్తంగి ఎంక చెరువు

- రూ.7.60 కోట్లతో సుందరీకరణ పనులు
- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్
- త్వరలో ప్రజలకు అందుబాటులోకి చెరువు



7లో

# ప్రజల ప్రాణాలతో చెలగాటం..
# రాఘవేంద్ర హోటల్ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ!







**నిర్లక్ష్యపు సమాధానాలు.. సాక్ష్యాల మాయం!**

తాజా సంఘటనలో బట్టర్ మిల్క్‌లో ఈగలు రావడాన్ని గమనించిన బాధితులు, కస్టమర్లు హోటల్ యజమానిని నిలదీయగా.. బాధ్యతారాహిత్యంగా, అత్యంత నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. తప్పు ఒప్పుకోవాల్సింది పోయి దురుసుగా ప్రవర్తించారు. తాము దొరికిపోతామనే భయంతో సంఘటన జరిగిన వెంటనే, క్యాన్లలో ఉన్న బట్టర్ మిల్క్‌ను సిబ్బంది గుట్టుచప్పుడు కాకుండా పారబోసి, సాక్ష్యాలను మాయం చేసే ప్రయత్నం చేయడం గమనార్హం.!

**ఫైన్ల పేరిట అధికారుల మామూళ్ల పర్వం? ప్రజల ప్రాణాలకు వెల ఎంత?**

ఈ ఘటన అనంతరం అధికారులు సదరు హోటల్‌లో తనిఖీలు చేసినట్లు, నామమాత్రపు చర్యలు చేపట్టారు. అయితే, ఇలాంటి తీవ్రమైన సంఘటనలు జరిగినప్పుడు కేవలం వేలల్లో జరిమానాలు వేసి, చేతులు దులుపుకోవడం వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటి? అధికారుల చర్యలు చూస్తుంటే వారు హోటల్ యాజమాన్యానికి, పరోక్షంగా అండగా నిలుస్తున్నారనే అనేక అనుమానాలకు దారి తీస్తోంది. కేవలం ఫైన్ల పేరిట ప్రజల ప్రాణాలకు వెల కడుతున్నారా? అధికారుల మామూళ్ల కక్కుర్తి వల్లే హోటల్ యాజమాన్యం ఇంతలా రెచ్చిపోతోందా? అనే ప్రశ్నలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.

**అధికారులు చలించాలి.. హోటల్‌ను తక్షణమే సీజ్ చేయాలి!**

ఇలాంటి హోటళ్ల వల్ల సామాన్య ప్రజల ఆరోగ్యం, ప్రాణాలు గాల్లో దీపాలుగా మారుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ఫుడ్ సేఫ్టీ విభాగం తక్షణమే స్పందించాలని, నామమాత్రపు జరిమానాలతో సరిపెట్టకుండా, ప్రజల ప్రాణాలతో ఆడుకుంటూ, నిజాలు రాసిన జర్నలిస్టులపై పగ పెంచుకుంటున్న, రాఘవేంద్ర హోటల్‌ను తక్షణమే సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హోటల్ లైసెన్స్‌ను రద్దు చేసి, యజమానులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బాధితులు స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# చెట్లు నరకొద్దు

కేటీఆర్ జాతీయ పార్కు చుట్టూ కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న పర్యావరణ విధ్వంసంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అభివృద్ధి పేరిట జీవ వైవిధ్యాన్ని ధ్వంసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, జీహెచ్‌ఎంసీ అధికారులకు అత్యున్నత న్యాయస్థానంలో గట్టి షాక్ తగిలింది. పార్కు చుట్టూ ఉన్న చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేయడాన్ని తప్పుబడుతూ.. సుప్రీంకోర్టు సోమవారం మధ్యంతర స్టే విధించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పుపై పర్యావరణ నిపుణులు, వాకర్లు, నగర ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కేబీఆర్ పార్కును కాపాడుకోవడానికి సుప్రీంకోర్టు తీర్పు ఒక ఆశాకిరణమని వారు కొనియాడారు.

సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పుపై పర్యావరణ నిపుణులు, వాకర్లు, నగర ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనాలోచిత, ఏకపక్ష నిర్ణయాల వల్ల హైదరాబాద్ నగర పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, నెమళ్లు, ఇతర జీవ జాతులకు నిలయమైన ఈ మినీ అడవిని కాపాడుకోవడానికి సుప్రీంకోర్టు తీర్పు ఒక ఆశాకిరణమని వారు కొనియాడారు. 'అభివృద్ధి కావాలి.. కానీ నగరానికి ఊపిరిపోసే కేబీఆర్ పార్కును నాశనం చేసి కాదు. సుప్రీంకోర్టు ఇచ్చిన స్టేతో ప్రకృతిని కాపాడుకునేందుకు మళ్లీ ఆశలు చిగురించాయ'ని ఈ సందర్భంగా పర్యావరణ వేత్తలు వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన పంతాలను వీడి, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని డిమాండ్ చేస్తున్నారు.



# కార్మికుడి పైనుంచి దూసుకెళ్లిన క్రేన్

**తీవ్ర గాయాలతో దుర్మరణం**

దుండిగల్, మే 18: క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యం ఓ కార్మికుడి నిండుప్రాణం తీసింది. ఈ ఘట న దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంఆ మహారాష్ట్రకు చెందిన వాగ్మారి గుణాజీ(51), నాగ దంపతులు. బతుకుదెరువు కోసం వలస వచ్చి దుండిగల్ సర్కిల్ పరిధిలోని బహదూర్‌పల్లిలో నివాసముంటున్నారు. గడిచిన 20 ఏండ్లుగా దుండిగల్ తండా-2కు చెందిన కొర్ర నగేష్ అనే ఇటుకబట్టీల యజమాని వద్ద నమ్మకంగా పనిచేస్తున్నాడు. అయితే ఆదివారం రాత్రి గుణా జీ తన యజమాని నగేష్‌కు చెందిన ఇటుకబట్టీ వద్ద రాత్రి కాపాలాగా పడుకున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఇటుకలను తరలించేందుకు వచ్చిన క్రేన్.. గుణాజీ నిద్రిస్తున్న విషయం గమనించకుండా అతని పై నుండి వాహనాన్ని పోనిచ్చాడు. దీంతో గుణాజీ తొడకండరాలు పూర్తిగా నుజ్జునుజ్జుకావడంతో అధిక రక్తస్రావమై అక్కడికక్కడే దుర్మరణం చెందా డు. దీంతో బాధితుడు కుటుంబానికి న్యా యం చేయాలని కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. ఇంటి యజమాని మృతితో ఏడుగురు పిల్లలున్న కుటుంబం ఆధారంలేని స్థితిలోకి వెళ్లిపోయిందని, ఘటనపై ఇటుకబట్టీ యజమాని స్పందించికపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధితులు కొద్దిసేపు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆందోళనకు దిగారు. సీఐ సతీష్ వారికి సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ము గ్గురు కుమార్తెలు, నలుగురు కొడుకులు ఉన్నా రు. ప్రమాదానికి కారణమైన క్రేన్ డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

# కోనేట్లో పడి బాలుడి మృతి



వెంగళరావునగర్, మే 18 :కన్న తల్లి కాలం చేసింది. తండ్రి మరో పెండ్లి చేసుకున్నాడు. సవతి తల్లి, ఆమె పిల్ల లు, తండ్రితో పాటు మెదటి భార్య కుమారుడితో తీర్థయాత్రలకు వెళ్లాడు. కోనేటి చెరువులో ఆ 9 ఏండ్ల బాలు డు అనుమానాస్పదంగా మృతి చెందడంతో పోలీసులకు ఫిర్యాదు అందింది. అనుమానాస్పద మృతిగా కేసు నమో దు చేసి కేసును ఏపీకి బదిలీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ కృష్ణానగర్‌కు చెందిన చిత్తాల నవీన్‌కు రేణుకతో 2004వ సంవత్సరంలో వివాహమైంది. వీరికి ఓ కుమారుడు కలిగాడు. ఐదేళ్ల క్రితం రేణుక కరోనా బారిన పడి ప్రాణాలు కోల్పోయింది. ఆ మరుసటి ఏడాది 2022లో అశ్విని అనే మరో మహిళను పెళ్లి చేసుకున్నాడు. ఆమె భర్త కూడా కరోనాతో మృతి చెందాడు. వీరికి కుమారుడు, కుమార్తె కవలలు. తన పిల్లలతో పాటు.. మెదటి భార్య కుమారుడిని కూడా ఆమె చూసుకుంటుంది. ఈ నెల 14న అశ్విని కుమారుడి పుట్టినరోజు సందర్భంగా భర్తతో కలిసి పిల్లలందర్ని వెంటబెట్టుకుని తీర్థయాత్రల కోసం ఏపీకి వెళ్లారు. ఈ నెల 17వ తేదీ కోనసీమలోని కోటిపల్లి శివాలయానికి వెళ్లామని, అక్కడి కొనేరులో మొదటి భార్య కుమారుడు ఆదిత్య(9) నీటిలో మునిగి మృతి చెందాడని నవీన్ ఆదిత్య పెద్దమ్మకు చెప్పాడు. సోమవారం యూసుఫ్‌గూడకు మృతదేహాన్ని తెచ్చి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసుకున్నారు. కాగా బాలుడి మృతిపై అనుమానం వ్యక్తం చేసిన ఆదిత్య పెద్దమ్మ దేవకిరాణి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం కేసును ఏపీకి బదిలీ చేశారు.




## యువత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి..

- ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి.

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** సమాజంలో యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళిక లో భాగంగా యువజన వారోత్సవాలలో 2కే రన్ ను నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన యువకులు ఉత్సాహంగా 2 కే రన్ లో పాల్గొన్నారు. కార్తిక్ మొదటి బహుమతి,వరుణ్ సందేశ్ రెండవ బహుమతి,హరితేజ మూడవ బహుమతి గెలుచుకున్నారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యువత చెడు మార్గాలను అన్వేషించకుండా మంచి క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ నరహరి, ఎంఈఓ చంద్రశేఖర్,కేశంపేట సర్పంచ్ సంతోష శ్రీశైలం యాదవ్,చింతకుంటపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్, వేములనర్వ సర్పంచ్ సువర్ణ నర్సింహా,వార్డు సభ్యులు, మండల నాయకులు,ఆయా గ్రామాల సెక్రటరీలు,యువకులు పాల్గొన్నారు.

## సైనిక్‌పురిలోని ప్యూర్ ఆర్థో హాస్పిటల్ లో నిర్వహించిన వైద్యులు అరుదైన పెల్విక్ ట్యూమర్‌కు శస్త్రచికిత్స విజయవంతం

**క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి:** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సైనిక్‌పురిలో గల ప్యూర్ ఆర్థో హాస్పిటల్స్ వైద్యులు దాదాపు 10 సంవత్సరాలుగా ఒక భారీ కణితితో బాధపడుతున్న 32 ఏళ్ల వ్యక్తికి, అరుదైన, అత్యంత సంక్లిష్టమైన పెల్విక్ ట్యూమర్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.వివరాలలోకి వెళ్తే గత పది సంవత్సరాలుగా వ్యక్తి పెల్విక్ ప్రాంతంలో 20 సెం.మీ x 30 సెం.మీ కొలతలతో ఉన్న ఒక భారీ ఆస్టియోకాండ్రోమా ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇది కాండ్రోసార్కోమా (ఎముక క్యాన్సర్)గా మారే అనుమానాస్పద లక్షణాలను ఉన్నట్లు వైద్యులు తెలిపారు.కణితి ఉన్న ప్రదేశం క్లిష్టంగా ఉండటం సంక్లిష్టమైన కండరాల , ఎముకల కణితి కేసులను నిర్వహించడంలో ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ డాక్టర్ వి. ఎస్. అభిలాష్ కుమార్ ప్యూర్ ఆర్థో హాస్పిటల్స్‌లోని క్షుణ్ణమైన క్లినికల్ మూల్యాంకనం, బహుళ-విభాగాల ట్యూమర్ బోర్డు సమీక్ష తర్వాత, ఒక ఖచ్చితమైన చికిత్సా వ్యూహాన్ని ఖరారు చేశారు. పునరావృతమయ్యే ప్రమాదాన్ని తగ్గించడానికి, సురక్షితమైన సర్జికల్ మార్జిన్‌లతో కణితిని పూర్తిగా తొలగించే లక్ష్యంతో, డాక్టర్ వి. ఎస్. అభిలాష్ కుమార్ నాయకత్వంలో, డాక్టర్ ఉదయ్ శేఖర్ రెడ్డి, డాక్టర్ మనోజ్ పుడారి, డాక్టర్ సాయి కార్తికేయ బద్రి, డాక్టర్ సాయి కృష్ణ సి ఎస్ ల సహకారంతో వైడ్ లోకల్ ఎక్సిషన్ ప్రొసీజర్ ద్వారా శస్త్రచికిత్స విజయవంతంగా చికిత్స చేసినట్లు తెలిపారు. కేసు సంక్లిష్టంగా ఉన్నప్పటికీ చికిత్సను తక్కువ ఖర్చుతో అందించామన్నారు . దీనివల్ల రోగి అధిక ఆర్థిక భారం లేకుండా డాక్టర్ లక్ష్మీ కుమార్ జస్తి నేతృత్వంలోని అనస్థీషియాలజీ , క్రిటికల్ కేర్ బృందం ఈ ప్రక్రియకు సహకరించగా, శస్త్రచికిత్స అనంతర ఐసియు సంరక్షణను డాక్టర్ గౌతమ్ రెడ్డి నిర్వహించారు. డాక్టర్ శ్రీ రామ్ ఎల్ పాల్గొన్నారు.



# క్యాతనపల్లి కాంగ్రెస్‌కు కొత్త కార్యవర్గం


- అన్ని వర్గాలకు ప్రాధాన్యం
- త్వరలోనే వార్డు కమిటీలు, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు: పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్



**రామకృష్ణాపూర్, మే 18 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయి నూతన కార్యవర్గాన్ని సోమవారం అధికారికంగా ప్రకటించారు.స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ కార్యవర్గ వివరాలను వెల్లడించారు.ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆశీస్సులతో, డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆమోదంతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గత రెండు దశాబ్దాల తర్వాత పట్టణ కాంగ్రెస్ కమిటీకి పూర్తి స్థాయి రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు.పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల అనుభవం,సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించామని తెలిపారు.బీసీ,ఎస్సీ, ఓసి,యువజన,మహిళా, కార్మిక వర్గాలకు పెద్దపీట వేస్తూ కమిటీని రూపొందించినట్లు వివరించారు.వైస్ ప్రెసిడెంట్లుగా ఆకుల రాజయ్య,పనాస రాజయ్య, కాసర్ల ప్రకాష్,కట్కూరి శ్రీనివాస్ రెడ్డి,మందా సృజన, బత్తుల శ్రీనివాస్‌లను నియమించారు.జనరల్ సెక్రటరీలుగా మేకల శ్రీనివాస్,బత్తుల వేణు, గోపురాజం,మేకల సురేందర్, ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, ఎర్రబెల్లి రాజేష్,ఎల్పుల సత్యనారాయణలను ఎంపిక చేశారు.అధికార ప్రతినిధిగా మాదాసు రాజ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు.సెక్రటరీలుగా నర్రా శ్రీనివాస్,పైడాకుల శ్రీనివాస్,పూనారం శివకుమార్,బురుకల విక్రమ్ గౌడ్,మల్యాల బాలకృష్ణ, గంగారం సత్యపాల్,గొల్ల మల్లేష్,బైర మల్లేశం,వేణిగళ్ల శ్రీనివాసరావు,రాపాక రాజు, కుమ్మరి సాయికృష్ణలను నియమించారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా పందిన కృష్ణ, పోగుల లచ్చులు,కనుకుంట్ల కనకయ్య,నామాని కోటేశ్వరరావులను ఎంపిక చేశారు.మీడియా అండ్ కమ్యూనికేషన్ ఇంచార్జ్‌గా కుర్మ సురేందర్,సోషల్ మీడియా కమిటీ కన్వీనర్‌గా బొద్దుల ప్రేమసాగర్, కో-కన్వీనర్‌గా గుర్రం అనిల్‌కుమార్‌ను నియమించారు.రానున్న రోజుల్లో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఈ కమిటీ పనిచేస్తుందని వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.మున్సిపాలిటీ పరిధిలో త్వరలోనే ప్రతి వార్డులో మహిళలకు ప్రాధాన్యమిస్తూ 20 మంది సభ్యులతో వార్డు కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.అలాగే 22 వార్డుల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్,సీనియర్ నాయకుడు నీలం శ్రీనివాస్ గౌడ్, గాండ్ల సమ్మయ్య, మహిళా నాయకురాళ్ళు కొలిపాక దీప,కొండవేణ పుష్పతదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి ఏరియాలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాలు

- ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ఉద్యోగులు కృషి చేయాలి



**మందమర్రి, మే 18 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు సంస్థ వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాలు మందమర్రి ఏరియాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆర్ కె పి సీహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్, ఏరియా స్టోర్స్‌లలో మొదటి షిఫ్ట్ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు చేపట్టారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ సమావేశాల్లో కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల సాధనపై అధికారులు విస్తృతంగా చర్చించారు. భూగర్భ, ఓపెన్‌కాస్ట్ గనుల్లో అత్యాధునిక యంత్రాల సమర్థ వినియోగం ద్వారా ఉత్పాదకత పెంపు సాధ్యమవుతుందని తెలిపారు.సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక అంశాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై కూడా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను సమిష్టిగా ఎదుర్కొని నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.యాజమాన్యం సూచనలు పాటిస్తూ పూర్తి నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తే ఉత్పత్తి లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అధికారులు పేర్కొన్నారు. క్రమశిక్షణ, పనితన మెరుగుదల, యంత్రాల సక్రమ వినియోగంపై ఉద్యోగులు దృష్టి సారించాలని సూచించారు. ఆర్కే.పి సీహెచ్‌పీ సమావేశంలో ఎస్‌వో టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ నాయకుడు ఇప్పకాయల లింగయ్య, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి, ఏజీఎం ఆర్‌వీఎస్‌ఆర్‌కే ప్రసాద్, డీజీఎం సిహెచ్. అశోక్, డీజీఎం కె. కిరణ్ కుమార్, ఐటీ డిప్యూటీ మేనేజర్ రవి, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్, ఎస్‌ఈ చంద్రమౌళి, మేనేజ్‌మెంట్ ట్రైనీ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.ఏరియా వర్క్‌షాప్, ఏరియా స్టోర్స్ సమావేశాల్లో డీజీఎం ధూప్ సింగ్, డీజీఎం సురేష్, ఈఈ శశిధర్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏండ్ల జైలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు సంపంగి శివకు 20 సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరిగింది. లేనిన్ నగర్ కు చెందిన సంపంగి శివ వయస్సు 26, వృత్తి: లారీ డ్రైవర్, మీర్‌పేట్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో పోక్సో కోర్టు జడ్జి పద్మావతి నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 8,000 జరిమానా విధించి, బాధితురాలికి 1,00,000 పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు.

## చైతన్య తేజం ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ కి దక్కిన అరుదైన గౌరవం




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ గుర్తించి హానరీ డాక్టరేట్ ఎడ్యుకేషన్ సర్టిఫికేషన్ చెన్నైలోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో ఇంటలెక్చువల్స్ ముందు ఘనంగా సత్కారంతో ప్రధానం పొందిన ఎస్ ప్రతాప్ రెడ్డి ని బాలాపూర్ చైతన్య కాలేజ్ లో విద్యాబోధన అందించే లెక్చరర్స్ ఆధ్వర్యంలో డాక్టరేట్ వచ్చిన శుభ సందర్భంగా శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మీర్పేట్ బాలాపూర్ చౌరస్తాలో 2009 లో 40 మంది విద్యార్థుల నుండి 400 పైచిలుకు విద్యార్థులకు ఉన్నతమైన విద్యా అందిస్తూ రాష్ట్ర స్థాయిలో జూనియర్ కాలేజ్ నీ మంచి పేరు గుర్తింపు తెచ్చి అదే విధంగా సోషల్ యాక్టివిటీలో తాను అర్జించిన దాంట్లో సామాన్య ప్రజలకు పేద విద్యార్థులకు సేవా దృక్పథంతో సహాయంగా ముందుకు సాగుతూ మంచి పేరు గుర్తింపు తెచ్చుకున్న ఎస్ ప్రతాప్ రెడ్డి ని యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ గుర్తించి హానరీ డాక్టరేట్ ఎడ్యుకేషన్ సర్టిఫికేషన్ చెన్నైలోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో ఇంటలెక్చువల్స్ ముందు ఘనంగా సత్కారం చేసి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ గొంగడి శీనన్న, లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ర్యాంకులు సాధించిన శ్రీ వాగ్దేవి కళాశాల విద్యార్థులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ ఎక్స్ రోడ్‌లోని శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల మరోసారి జూఈఈజజజు-2026 ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి తన విద్యా ప్రాభవాన్ని మరోసారి నిరూపించింది. సిద్ధార్థ్ 2842, గోపాలకృష్ణ 2884, క్రితక్ 3369, దీపక్ 5291, హర్షిత 6284, హేమలత 7705, దినేష్ 7765, అక్షిత 8311, ప్రవీణ్ 8655, అక్షిత 9215, ఈహాన్ 10208 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ ఈ విజయాలు విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల నమ్మకం, మా అధ్యాపక బృందం అంకితభావానికి నిదర్శనమని, సరైన ప్రణాళిక, క్రమబద్ధమైన బోధన, నిరంతర పర్యవేక్షణ ఉంటే అత్యుత్తమ సాధించడం సాధ్యమే అని శ్రీ వాగ్దేవి కళాశాల మరోసారి నిరూపించిందని, భవిష్యత్తులో కూడా ప్రతి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా మా ప్రయాణం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు హృదయపూర్వక అభినందనలు కళాశాల చైర్మన్ బీరప్ప తెలియజేసారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు పోలోజు రవికుమార్, తిప్పర్తి నరసింహ రెడ్డి, ప్రిన్సిపాల్ రవీందర్ పాల్గొన్నారు.




# యువ టూరిజం క్లబ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

- **యువత టూరిజం రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.**
- **జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం మే 18:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మే 18 నుండి 23 వరకు నిర్వహించనున్న టూరిజం వారోత్సవాల సందర్భంగా "యువ టూరిజం క్లబ్" పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, యువత టూరిజం రంగంపై అవగాహన పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు యువతలో పర్యాటక ప్రదేశాల పట్ల ఆసక్తి పెంచడంతో పాటు వారసత్వ సంపద పరిరక్షణపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. టూరిజం వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మే 19న పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్ట్ వద్ద టూరిజం అవేర్‌నెస్ డ్రైవ్, మే 20న లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ రామవరం బౌద్ధ రాక్ కేవ్స్ వద్ద హెరిటేజ్ వాక్, మే 21న జిల్లాలోని యూట్యూబర్లతో సమావేశం, మే 22న బౌద్ధ రాక్ కేవ్స్ ప్రాంతంలో స్వచ్ఛత డ్రైవ్, మే 23న పాల్వంచలోని ఐడాక్‌లో బ్రాండ్ కిట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ మ్యూజియాలజీ" మరియు "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ ఆర్కియాలజీ" కోర్సులను యువత వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కోర్సుల ద్వారా పర్యాటక, పురావస్తు, మ్యూజియం రంగాల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. నాగరాజును సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9849905722, 9849905723ఈ-మెయిల్ ఐడి: archaeol-ogydht@gmail.

# బైక్ దొంగను అరెస్ట్ చేసి, రిమాండ్ చేసిన వనస్థలిపురం పోలీసులు

- **నేరస్తుడు కొర్ర సంతోష్ నుంచి 20 బైకులు స్వాధీనం**



**ఎల్బీనగర్ మే 18 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** వనస్థలిపురం, మీర్పేట్ మరియు ఎల్బీనగర్ పరిధిలో 20 బైకులను దొంగతనం చేసిన కొర్ర సంతోష్ ను శనివారం సాయంత్రం బి.ఎన్.రెడ్డి నగర్ లో వాహనాలను తనిఖీ చేస్తుండగా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాము అని మల్కాజ్గిరి కమిషనరేట్, వనస్థలిపురం ఇన్స్పెక్టర్ రవిబాబు తెలిపారు. నేరస్తుడు కొర్ర సంతోష్ పైన గతంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో 4 కేసులు, మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో ఆరు కేసులు, ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదు అయినట్టు ఇన్స్పెక్టర్ తెలిపారు. నేరస్థుడు సింగరేణి కాలనీలో నివాసం ఉంటూ మేస్త్రి పని చేస్తుంటాడు, అతను ప్రతిరోజు పనికి వెళ్లకుండా ఇంజాపూర్ కమాన్, గుర్రం కూడా క్రాస్ రోడ్ మరియు ఎల్బీనగర్ మెట్రో పార్కింగ్ ల వద్ద బైకులను దొంగతనాలు చేసేవాడు అని కొర్ర సంతోష్ దేవరకొండ దగ్గర మాన్సింగ్ తండా, చింతపల్లి మండల్, నల్గొండ జిల్లా కు చెందినవాడు అని రవిబాబు తెలిపారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న బైక్లు సంబంధిత బాధితులకు అందజేస్తాము అని అన్నారు.

# లారీ ల నుండి మొక్కజొన్న బస్తాలు దిగుమతి సకాలంలో చేయుటకు చర్యలు తీసుకోవాలి

- **కొనుగోలు కేంద్రాల్లో నుంచి మొక్కజొన్న బస్తాలు ఎగుమతి సత్వరమే పూర్తి చేయాలి**
- **రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి రైతులు వినతి**
- **దిగుమతి లో జాప్యం లేకుండా చర్యలు**
- **కొనుగోలు కేంద్రాల్లో నుంచి సిరీయల్ ప్రకారం బస్తాలు తరలింపు కి కలెక్టర్ హామీ**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఇతర ప్రాంతాల్లో గోదాములు కు ఖమ్మం జిల్లా నుంచి మొక్కజొన్న బస్తాలు లోడ్ తో వెళ్ళిన లారీలు పది రోజుల నుంచి దిగుమతి కాకపోవడం వల్ల రైతులు పై ఒత్తిడి ఆర్థిక భారం పెరుగుతుంది అని మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న మొక్కజొన్న బస్తాలు కు లారీలు కూడా అందుబాటులోకి రావడం లేదని దిగుమతులు సకాలంలో పూర్తి చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రైతు సంఘం ఆధ్వర్యంలో కొణిజర్ల చింతకాని రైతులు సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ లో కలెక్టర్ దివాకర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుంచి మొక్కజొన్న బస్తాలు లోడ్ తో వెళ్ళిన లారీలు పది రోజుల నుంచి దిగుమతి కాకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు కొన్ని దిగుమతి గోదాములు దగ్గర లారీలు సిరియల్ లో ఉండి పది రోజుల తర్వాత ఇక్కడ ఖాళీ లేదు మరోచోట కి వెళ్ళాలి అంటున్నారు అని మరో చోట కు వెళ్ళి మరల సిరీయల్ లో ఉండే పరిస్థితి నెలకొంది అని అన్నారు, లారీలు అందుబాటులో ఉండాలంటే దిగుమతి వేగవంతం గా పూరి చేయాలని కోరారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామం లో మరో వంద లారీలు సరిపడా మొక్కజొన్న బస్తాలు ఉన్నాయి అని రైతులు వివరించారు చింతకాని బోనకల్ కామేపల్లి కొణిజర్ల వైరా మండలాల్లో మొక్కజొన్న బస్తాలు తరలింపు కు లారీలు పంపించాలని కోరారు. కలెక్టర్ దివాకర్ గోదాములు దగ్గర హమాలీలు సంఖ్య పెంచడం జరుగుతుంది అని ఈ రోజు నుండి దిగుమతి వేగవంతం అవుతుంది కొనుగోలు కేంద్రాల్లో ఉన్న మొక్కజొన్న బస్తాలు సిరియల్ ప్రకారం ఎగుమతి చేస్తామని హామీ ఇచ్చారు రైతులు రెండు రోజుల ఓపిక తో వ్యవహరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ రైతు సంఘం ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ తమ్మిశెటి వెంకటేశ్వరరావు కొత్త రాంబాబు తాతా తిలక్ కంచర్ల శ్రీనివాసరావు మండెపూడి రామారావు తదితరులు పాల్గొన్నారు

# బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలి

- అరెస్టు కాదు ఫోక్సో కేసు నమోదు చేయాలి మైనర్ బాలికను వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖానాపురం ఆఫీసులో తెలంగాణ వీరనారి మహిళా సంఘం ( రిజిస్ట్రేషన్ నెం : 234) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఖమ్మం జిల్లా సమావేశం సిహెచ్ సత్యవతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి సఖి అడ్మిన్ అరుణ పాల్గొని మహిళ స్టడీ సర్కిల్ 50 వారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి మాట్లాడుతూ బండి భగీరథ్ కేసును పోలీస్ అధికారులు నీరుగార్చే ప్రయత్నం చేయకుండా నిష్పాక్షిక విచారణ జరిపించి బాధితులకు తగిన న్యాయం చేయాలని కోరారు . మైనర్ బాలికల పై మరియు వృద్ధులపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వీటిని అరికట్టే ప్రయత్నం ప్రభుత్వాలు చేయాలని కొత్త చట్టాల ద్వారా కఠినమైన శిక్షలు విధించి ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా చూడాలన్నారు . ఆడపిల్లల చదువు ప్రయాణాలపై ఆంక్షలు విధించే తాలిబన్ల కొత్త చట్టంను కూడా రద్దు చేయాలని ఇలాంటి విధానాల వల్ల బాల్య వివాహాలు మరింత పెరిగే అవకాశాలున్నాయన్నారు . సఖి అడ్మిన్ అరుణ మాట్లాడుతూ మహిళలపై దాడులు కుటుంబ కలహాలు మైనర్ బాలికల మీద అత్యాచారాలు వీటన్నిటిమీద సఖి సెంటర్ అండగా ఉంటుందని




బాధితులకు ఆశ్రయమిస్తుందని వారికి అండగా ఉండి కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబాలను ఏకం చేసి పంపిస్తామని అలాగే సఖి సెంటర్ లో ఉన్నటువంటి చట్టాలను తెలుసుకొని ప్రజలకు మంచి వారధి లాగా సఖి పనిచేస్తుందని అన్నారు . మహిళా స్టడీ సర్కిల్ నిర్వహించినందుకు ఇంత మంచి కార్యక్రమానికి తమను ఆహ్వానించినందుకు తెలంగాణ వీరనారి మహిళా సంఘం కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా నాయకులు భూక్య మణి కటక వెంకటలక్ష్మి తిప్పర్తిరమ్య ఇనప నూరి నాగలక్ష్మి మండల భవాని ధనాలకోట లత వి దుర్గాభవాని కోటేశ్వరి స్రవంతి దాసరి మనీ సంధ్యారాణి కిరణ్మయి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలానికి ముందే అంజయ్య నగర్ స్మశాన వాటిక పనులు పూర్తి చేయాలి ఆంజనేయులు సాగర్..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ స్మశాన వాటిక పునరుద్ధరణ పనులను వర్షాకాలానికి ముందే అత్యవసరంగా చేపట్టాలని కోరుతూ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ సిఎంసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిఎంసి అడిషనల్ కమిషనర్ గీతా రాధిక ను కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం స్మశాన వాటికలో ప్రజలు కర్మకాండలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని ఆయన వివరించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన అడిషనల్ కమిషనర్ గీతా రాధిక టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి పనులు త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ కాలనీ అధ్యక్షులు నరసింహ సాగర్, జి రవి సాగర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## హాయత్ నగర్ బాతుల చెరువు వద్ద యువకుడి మృతదేహం లభ్యం

**ఎల్బీనగర్ మే 18 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** హాయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..సోమవారం రోజు మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో బాతుల చెరువు దగ్గర గల స్మశాన వాటికలో గుర్తుతెలియని మగ వ్యక్తి మృత దేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉండగా అక్కడ



బావి దగ్గర ఈతకు వెళ్లిన యువకులు గమనించి సమాచారం ఇవ్వగా వెంటనే హాయత్ నగర్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది అక్కడికి వెళ్ళి మృతదేహం పరిశీలించగా మృతదేహం కుళ్ళిపోయి ఉన్నది మరియు కాళ్లు చేతులు కుక్కలు పిక్కుని తిన్నవి అని, మృతదేహం గుర్తించలేని స్థితిలో ఉండడం వలన క్లూస్ టీమ్ కి సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలాన్ని సందర్శించి ఆధారాలు సేకరించారు అని నాగరాజు గౌడ్ అన్నారు. మృతుని ప్యాంట్ జేబులో దొరికిన ఆధార్ కార్డ్ ఆధారంగా మృతున్ని చింతకుంట్ల అఖిల్ తండ్రి రాములు, వయసు 30 సంవత్సరాలు, నివాసం గొట్టిమర్తి గ్రామం, తుంగతుర్తి మండలం, సూర్యపేట జిల్లా వాసిగా గుర్తించాము. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కి పంపించాము అని తెలిపారు.

## జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 99 రోజుల ప్రణాళిక

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండల హెడ్ క్వార్టర్ లో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 99 రోజుల ప్రణాళికలోభాగంగా యోగ ఫిట్నెస్ మరియు 2కె రన్ ప్రారంభించిన ఎంఈఓ సైదా నాయక్, సర్పంచ్



ఫోరం అధ్యక్షుడు కాటశీ వెంకటేశం . ఎంపీడీవో అనుముల కోటేష్ వారు మాట్లాడుతూ చదువుతో పాటే దేహదా దారుద్య కోసం విద్యార్థులు యువత కృషి చేయాలి వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆటలతో ఉల్లాసంగా గడపాలని అని వారు మాట్లాడినారు. వారితోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్ చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఉపాధ్యాయుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## హెచ్ పీ గ్యాస్ ఏజెన్సీపై కలెక్టర్‌కు ఫిర్యాదు

- ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు




**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా అమనగల్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ అక్రమాలపై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి కి ఫిర్యాదు చేసినట్లు ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కావలి శ్రీశైలం తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా గ్యాస్ సిలిండర్లపై ప్రజల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు జిల్లా సివిల్ సప్లై అధికారులకు ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే శ్రీ లక్ష్మి వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో గ్యాస్ ఏజెన్సీ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ప్రజావాణి లో 63 ఫిర్యాదులు

**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పౌరుల నుంచి మొత్తం 63 ఫిర్యాదులు




అందాయి. వీటిలో టౌన్ ప్లానింగ్‌కు 42, ఇంజినీరింగ్‌కు 10, పారిశుధ్యానికి 3, ఎలక్ట్రికల్ విభాగానికి 2, అర్బన్ బయోడైవర్సిటీకి 2, ఎంటమాలజీ, ఎఫ్ అండ్ ఏ, ప్రాజెక్ట్స్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు నమోదయ్యాయి. అందిన ఫిర్యాదులపై సంబంధిత విభాగాధిపతులు సమీక్ష నిర్వహించి సకాలంలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక ట్రాకింగ్ ఐడి కేటాయించి పారదర్శకంగా పర్యవేక్షణ చేపట్టాలని, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతర ఫాలోఅప్ కొనసాగించాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం కీలక వేదికగా నిలుస్తోందని అధికారులు పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పై డిప్యూటీ కమిషనర్ కి వినతి..

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ 108 డివిజన్ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలపై డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్




అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్ , జాజిరావు రాము, దర్గా శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ప్రజలకు ఇబ్బందిగా మారిన రోడ్ల దుస్థితి, రోడ్డు రిపేర్ మరియు ప్యాచ్ వర్క్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకొని, రోడ్డు రిపేర్ మరియు ప్యాచ్ వర్క్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది.



## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన శిరసనగండ్ల వెంకన్న తండ్రి నరసింహ, వయసు 57 సంవత్సరాలు అను అతడు వ్యవసాయం నిమిత్తం తన ఇంటిపై ఫైవ్ స్టార్ ఫైనాన్స్ నందు సుమారు 5 లక్షల వరకు మరియు తనకు తెలిసిన వారి దగ్గర మూడు లక్షల వరకు అప్పులు చేసినాడని పంట దిగుబడి సరిగ్గా రాక చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక జీవితం మీద విరక్తి చెంది నిన్న రాత్రి అందరూ పడుకున్న తర్వాత తన ఇంట్లోనే రేకుల గదిలో ఇనుపరాడుకు తాడుతో ఊరికి వేసుకొని చనిపోయినాడని మృతుని మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య సిరిసినగండ్ల సైదమ్మ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.

## ఘనంగా ఎంపిడిఓ యుగంధర్ రెడ్డికి ఆత్మీయ సన్మానం



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా 9 నెలలు ఉత్తమ సేవలు అందించి బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓ గంగుల యుగంధర్ రెడ్డి కి కార్యాలయం సమావేశ మందిరంలో మండల పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది,కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యములో సూపర్ఇంటెండెంట్ భాస్కర్ అధ్యక్షతన ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా మండల అధికారులు సర్పంచులు, కార్యదర్శులు సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు..మండలానికి అందించిన సేవలను పలువురు మాట్లాడుతూ కొనియాడారు.ఎంపిడిఓ గంగుల యుగంధర్ రెడ్డి,తహశీల్దార్ నేలపట్ల నరేష్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జనగణనకు ప్రజలంతా సహకరించాలి

**నార్సింగి డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడి**



**గండిపేట(క్రైం మిర్రర్):** భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జనాభా గణన కార్యక్రమానికి ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని నార్సింగి డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనాభా గణన2027 కార్యక్రమంలో భాగంగా మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమం మే 11వ తేదీ నుంచి ప్రారంభమై క్షేత్రస్థాయిలో కొనసాగుతుంది. సోమవారం ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు సహకరించి వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాక్ డ్రిల్ నమూనా కార్యక్రమం పాల్గొన్న జిల్లా కలెక్టర్

**బి. చంద్రశేఖర్**






**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రమాదాలు సంభవించినప్పుడు మనల్ని మనం రక్షించుకుంటూనే ఎదుటివారిని కాపాడాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసర ప్రతిస్పందన, సంసిద్ధత, వ్యవస్థలను బలోపేతం చేసే విషయమై జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల ఆదేశాల మేరకు సోమవారం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ కంపెనీ (సైమ్ ల్యాబ్స్) లో నిర్వహించిన "మాక్ డ్రిల్" నమూనా విన్యాసానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వరదలు, అటవీ అగ్ని ప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగాల ప్రతిస్పందన, సంసిద్ధతపై వివిధ జిల్లాలలో సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా పారిశ్రామిక ప్రమాదాల ప్రతిస్పందన, సంసిద్ధతకు ఎంపిక కాగా, ఈ నమూనా కార్యక్రమాన్ని పిట్టంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వియాస్ సైంటిఫిక్ లిమిటెడ్ కంపెనీలో నిర్వహించడం జరిగింది. నమూనా విన్యాసాన్ని పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు సంబంధిత కంపెనీ తక్షణమే స్పందించాలని, ఫైర్, వాటర్, వైద్య ఆరోగ్య శాఖల బృందాలు నిర్దేశించిన సమయంలో అప్రమత్తం కావాలన్నారు. ఒకరికొకరు సహకరించుకుంటూ వారిని వారు కాపాడుకుంటూనే ,తోటి వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాల సమయంలో అత్యవసర ప్రతిస్పందనతో పాటు, పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండడం, తద్వారా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు నమూనా విన్యాసాలు ఉపయోగపడతాయన్నారు. దీని ద్వారా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు ఉద్యోగులను ఏ విధంగా సంరక్షించుకోవాలో తెలుస్తుందని చెప్పారు. ఇలాంటి విన్యాసాల వల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు చనిపోయేవారి సంఖ్యను పూర్తిగా తగ్గించడంతోపాటు, ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్య చికిత్సలను అందించవచ్చని, తద్వారా సంఘటన సంభవించినప్పుడు ఎంతవరకు సిద్ధంగా ఉన్నామనే విషయం అర్థంఅవుతుందన్నారు ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సతీష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు హైదరాబాద్ నుండి కార్యక్రమాన్ని ఆన్ లైన్ లో పరిశీలించారు.

# రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ బి.సాగర్‌గౌడ్**



**గండిపేట(క్రైం మిర్రర్):** డ్రైనేజీ పనులు చేసి వదిలేయడంతో రోడ్ల దుస్థితి అధ్వానంగా మారిందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ బి.సాగర్‌గౌడ్ అన్నారు. అంతర్గత రహదారుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాగర్‌గౌడ్ మాట్లాడుతూ బండ్లగూడ జాగీరు పరిధిలోని శ్రీనివాస ఎన్‌క్లేవ్ కాలనీలో డ్రై నేజీ పనులు జరగడంతో రోడ్లు డామేజ్ అయ్యాయన్నారు. రోడ్ నెంబర్ 1 నుంచి 7 వరకు సీసీ రోడ్డు పనులు చేయాలని కోరారు. కాలనీలో అంతర్గత రహదారరుల పునరుద్ధరణ పనులను వేగవంతంగా చేయాలన్నారు. ఇదే విషయాన్ని డిప్యూటీ కమిషనర్‌కు వివరించడంతో ఆయన సానుకూలంగా స్పందించారని ఇంజనీర్, డిప్యూటీ ఇంజనీర్లు సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ గోవింద్, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**చౌటుప్పల్,మే 18,క్రైమ్ మిర్రర్ :** ప్రజలనుంచి వివిధ సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 51 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. సోమవారం ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులలో రెవిన్యూ శాఖ 32,హౌసింగ్ 5, జిల్లా సంక్షేమ శాఖ 3, మున్సిపాలిటీ 2, సర్వే ల్యాండ్ 2, గ్రామీణ అభివృద్ధి 2, పంచాయతీ , ఎక్సైజ్, ఇరిగేషన్, చేనేత జౌళి,జిల్లా పరిషత్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిస్తూ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. స్టేట్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఐకెపి వీవోఏల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తాం

- వెలుగు వీవోఏల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకెపి వివో ఏ ల న్యాయమైన డిమాండ్ల హక్కుల సాధనకై సమస్యలు పరిష్కరించేంతవరకు సోమవారం నుండి వివో ఏ లు సమ్మె ప్రారంభించినట్లు ఐకెపి వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళ ఆర్థిక అభివృద్ధికై విశేష కృషి చేస్తున్న ఐకెపి వివో ఏ ల కనీస వేతనాలు దుర్భరంగా ఉన్నాయని కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటూ పని ఒత్తిడి కి గురిచేస్తూ ఐకెపి వివో ఏ లని కనీసం మహిళలని చూడకుండా సమయపాలన లేకుండా అర్ధరాత్రి వరకు మీటింగులు నిర్వహిస్తూ బీటెక్ డిగ్రీ పి జి లు విద్యార్హత ఉన్న అధికారుల లాగా ఆన్లైన్ వర్కులు ప్రమాయిస్తూ సీసీలు చేయవలసిన పనిని కూడా వివో ఏ ల తో బలవంతంగా చేయిస్తూ ఇబ్బందులు గురిజిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు వివో ఎల్ అందరికీ కనీస వేతనం 20000 రూపాయలు ఇవ్వాలని చెప్పు ఉద్యోగులుగా గుర్తించాలని హెచ్ఆర్ పాలసీ ని వర్తింపచేయాలని ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షలకు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు దీంతో రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండి సమ్మె ప్రారంభించినట్లు ఆమె తెలిపారు మండల కేంద్రంలో మండల యూనియన్ సమావేశం 20వ తేదీన డివిజన్ స్థాయి క్లస్టర్ వారిగా సమావేశాలు 21వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భాగ్యాలతో సమావేశం 22వ తేదీ నుండి జూన్ 2 వరకు ఐకెపి కార్యాలయం ముందు టెంట్ వేసి నిరవధిక నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జూన్ మూడో తేదీ నుండి జిల్లాల్లో డివిజన్ క్లస్టర్ వారిగా టెంట్ వేసి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఐకెపి వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల తెలిపారు ఈ కార్యక్రమం లో ఐకెపి వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల గౌరవాధ్యక్షురాలు పోలూరి విజయలక్ష్మి మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా పోలిశెట్టి అరుణ మేకల కృష్ణవేణి ఉపేంద్ర గుంతెటి విజయ్ కుమారి గుగ్గిళ్ళ విజయ కామినేని కరుణ బొడ్డు కుసుమ గడ్డి కొప్పుల ఉష మెట్టు స్వరూప రాణి నాగమణి తాళ్లపల్లి నరేష్ మహంకాళి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా ముత్తంగి ఎంక చెరువు

- రూ.7.60 కోట్లతో సుందరీకరణ పనులు
- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్
- త్వరలో ప్రజలకు అందుబాటులోకి చెరువు



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మే 18:** ముత్తంగి డివిజన్ పరిధిలోని ఎంక చెరువును రూ.7 కోట్ల 60 లక్షల వ్యయంతో సుందరీకరణ చేస్తున్నామని, అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం హెచ్ఎండిఏ అధికారులతో పాటు స్థానిక మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. చెరువు కట్టపై ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎంక చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో హెచ్ఎండిఏ ద్వారా నిధులు కేటాయించినట్లు తెలిపారు. కట్ట అభివృద్ధితో పాటు బతుకమ్మ ఘాట్, వాకింగ్ ట్రాక్, హైమాస్ట్ లైటింగ్, ప్రత్యేక లైటింగ్, గార్డెనింగ్ తదితర పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. చెరువులో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 80 శాతం పనులు పూర్తయ్యాయని, మరో రెండు నెలల్లో అన్ని పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇస్నాపూర్ ప్రజలు చెరువు కట్టపైకి సులభంగా చేరుకునేందుకు కనెక్టింగ్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు తెలిపారు. ముత్తంగి, ఇస్నాపూర్, పాశమైలారం, చిట్కుల్, లకడారం గ్రామాల ప్రజలకు ఈ చెరువు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా మారనుందని పేర్కొన్నారు. పటాన్‌చెరు లోని సాకి చెరువు, తిమ్మక్క చెరువు, దోషం చెరువులను కూడా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డీఈ రామారావు, మాజీ సర్పంచ్ ఉపేందర్, నాయకులు శ్రీనివాస్, కుమార్ గౌడ్, ప్రభాకర్, కిట్టు, శ్రీనివాస్ రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, అబేద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదు

- మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** వాస్తవాలు తెలియకుండా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే మణికొండ, నెక్నాంపూర్ డివిజన్‌లలో బీఆర్ఎస్ నాయకులు కార్తీక్‌రెడ్డి వాక్ ఫర్ వాటర్ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. వాక్ ఫర్ వాటర్ కార్యక్రమానికి కాలనీల ప్రజల నుంచి స్పందన కరువైందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మణికొండ, నెక్నాంపూర్ డివిజన్‌లలోని ప్రతి కాలనీకి, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చి నీరు త్రాగించిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కే దక్కిందన్నారు. అలాంటి మహానాయకుడిపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు. మణికొండ, నెక్నాంపూర్ డివిజన్‌లలో రోజు విడిచి రోజు నీరు ఇస్తున్న బీఆర్ఎస్ నాయకుల విమర్శలు తగునా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, మహమ్మద్ బషీర్, గంగాధర్, శివగంగా, భరత్‌రెడ్డి, కేపీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

- రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 18 :** కొండాపూర్ మండలం అలియాబాద్, కంది గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదివారం సందర్శించారు. కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు అండగా నిలుస్తూ అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో భద్రతా పరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, అవసరాన్ని బట్టి రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ధాన్యాన్ని అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలో విక్రయించకుండా చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు రైతుల ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రమేష్..



**కేశంపేట, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధికారికంగా నియామక పత్రాన్ని సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవికి ఎంపిక చేసినందుకు,కాంగ్రెస్ పార్టీ పెద్దలకు,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అనుమగల్ల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# బండి సాయి భగీరథ్ ను కఠినంగా శిక్షించాలి

- కేంద్ర మంత్రిగా బండి సంజయ్ రాజీనామా చేయాలి
- ఫాస్ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలి
- బాధితురాలికి, తల్లిదండ్రులకు రక్షణ కల్పించాలి
- ఫోక్సో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- చట్టం ఎవరికీ చుట్టం కాదని చిత్తశుద్ధి ప్రదర్శించాలి
- మహిళల డిమాండ్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ ను కఠినంగా శిక్షించాలని, ఈ అంశంలో బండి సంజయ్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని, ఫాస్ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని బాధితురాలితోపాటు ఆమె తల్లిదండ్రులకు కూడా భరోసా కల్పిస్తూ రక్షణ ఏర్పాట్లు చేపట్టాలని, ఫోక్సో చట్టానికి తూట్లు పెట్టకుండా పకడ్బందీగా అమలు చేయాలని, చట్టం ఎవరికి చుట్టం కాదని ప్రభుత్వం ఈ విషయంలో తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రజా సంఘాల వేదిక బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మహిళలు నిరసన వ్యక్తం చేస్తూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బాణోత్ భద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి మాట్లాడుతూ గతంలో పేద, మధ్య తరగతికి చెందిన నిందితులను వారు నేరస్తులే అనేది నిర్ధారణ కాక ముందే ఎన్ కౌంటర్ చేసి పడేసిన మన పోలీసులు ఈ విషయంలో ఎందుకు కాలయాపన చేశారని ప్రశ్నించారు. ఈ విషయం చెప్పడంలో కూడా పోలీసులు బండి సాయి భగీరథ్ లొంగిపోయాడా అరెస్టు చేశారా స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర మంత్రి తనయుడు కావడం వల్ల ఇన్ని రోజులు తప్పించుకున్నా పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఫోక్స్ చట్టం ప్రకారం వెంటనే అరెస్టు చేయాల్సి ఉన్నా ఇలాంటి కేసు విషయంలో గతంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎవరు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా ఇలాంటి విషయంలో ఉపేక్షణ అవసరం లేదని చెప్పిన దానిని గుర్తు చేసి ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బండి సాయి భగీరథ్ ను కఠినంగా శిక్షించాలని కేంద్ర మంత్రి పదవిని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. న్యాయ సలహాదారులు షేక్. నజీమా మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బండి సంజయ్ రాజీనామా చేస్తేనే బాధితురాలికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే తన తనయుడు సాయి భగీరథ్ ను కాపాడుకుంటూ వచ్చారనే ఆరోపణల నేపథ్యంలో తన నైతిక బాధ్యతగా పదవికి వెంటనే రాజీనామా చేయాలని సూచించారు. దళిత సంక్షేమ సంఘం కన్వీనర్ ఎన్. సంజీవరావు మాట్లాడుతూ.. చట్టం ఎవరికి చూట్టం కాదు అనే విషయాన్ని ప్రజల్లో విశ్వాసం కలిగించే విధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేయాలని ఫోక్సోతో పాటు ఇతర మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని బండి సాయి భగీరథ్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక సంఘం నాయకులు తోటపల్లి శ్రీను మహాజన వర్కర్స్ యూనియన్ నాయకులు బండి రవి జాంబవ గర్జన గౌరవ సలహాదారులు సాయి నాయక్ సేవాలాల్ విద్యార్థి సంఘం హెచ్ పి ఎస్ నాయకులు వీరన్న నాయక్ నాగరాజు వెంకటేశ్వర్లు నాయక్ రవీందర్ నాయక్ వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు నాగమణి సరోజిని సుభద్ర నాగేంద్ర జాన్సీ లక్ష్మీ ప్రమీల పగిడిపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంబాగ్ చెరువును పరిశీలించిన జోనల్ కమిషనర్



**గండిపేట(క్రైం మిర్రర్):** ఇబ్రహీంబాగ్ చెరువు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, వివిధ శాఖల ఈఈలు, డీఈఈలు కలిసి ప్రత్యేకంగా పర్యటించి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులోకి డ్రైనేజీ నీరు ప్రవేశించకుండా చేపడుతున్న డైవర్షన్ పనులపై సమీక్ష నిర్వహించారు. అలాగే రూ.99 కోట్లతో మంజూరైన పందెనా వాగు అభివృద్ధి పనులపై కూడా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మెరుగు జితేందర్ ఆయనను కలిసి పలు సమస్యలను వివరించారు. పనులు డౌన్ స్ట్రీమ్ నుంచి ప్రారంభించాలని కోరగా జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌కు వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అదే విధంగా డివిజన్‌కు సంబంధించిన మరికొన్ని పెండింగ్ అభివృద్ధి పనులను కూడా దృష్టికి తీసుకెళ్లామన్నారు. వాటిపై ఎస్ఈతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఇబ్రహీంబాగ్ చెరువు పరిరక్షణ, అభివృద్ధి, ప్రజా మౌలిక వసతుల బలోపేతం దిశగా మరిన్ని కీలక అడుగులు పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి

- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా, మే 18, క్రైమ్ మిర్రర్ :** మహిళలు కొత్త ఆలోచనలతో ఆర్థికంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో యాదాద్రి ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్ మహిళలు తయారు చేసిన మునుగ టీ ని ఘనంగా వారి చేతుల మీదుగా ప్రారంభించారు.మహిళలు తయారు చేసిన టీ ఉత్పత్తుల గురించి తెలుసుకొని ఇలాంటి కొత్త తరహా ఆలోచనలతో ముందుకి సాగుతూ వారి జీవన ప్రమాణాలని మెరుగుపర్చుకోవాలని,దానికి ప్రభుత్వం తరుపున సహకారం కూడా ఇస్తామని కలెక్టర్ అన్నారు . ఇట్టికార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి , అదనపు కలెక్టర్ వెంకారెడ్డి , అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , నాగిరెడ్డి , రమణా రెడ్డి , మాధవి , జిల్లా అధికారులు పత్రిక విలేకరులు ప్రాసెసింగ్ యూనిట్ సభ్యులు రైతులు పాల్గొన్నారు.



# మణికొండలో మౌలిక వసతుల సమస్యలపై సీఎంసీ జోనల్ కమిషనర్‌ను కలిసిన ఫెడరేషన్ ప్రతినిధులు



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకువెళ్లి పరిష్కార మార్గాలు చూపిస్తున్నామని మణికొండ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ ఆర్‌డబ్ల్యూఏఎస్ అధ్యక్షుడు ఆర్వపల్లి వంశీ అన్నారు. సోమవారం సీఎంసీ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మణికొండ వ్యాప్తంగా ఇంకా వేయని రహదారులను పూర్తి చేయాలని, దెబ్బతిన్న రోడ్లపై క్రమం తప్పకుండా గుంతల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. అలాగే ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు, కనెక్టివిటీ మెరుగు పర్చేందుకు అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నెంబర్ 13 నుంచి బీఆర్‌సీ రోడ్ వరకు, అల్కాపూర్ టౌన్‌షిప్ 100 ఫీట్ల రోడ్ నుంచి నార్సింగి రోడ్ వరు కీలక కనెక్టివిటీ రోడ్లను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇంకా చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న మర్రిచెట్టు నుంచి టైల్స్ విల్లాస్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ పైపులైన్ రోడ్ నుంచి షేక్‌పేట్ వరకు మంజూరైన రహదారుల పనులను పునఃప్రారంభించి వేగవంతం చేయాలని కోరారు. మణికొండ పరిధిలో పందెం వాగు నుంచి తారామతి బారాదరి వరకు నాలాల శుభ్రపరిచే పనులు, డీసిల్టింగ్ కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, కల్వర్టు పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రా ఆధ్వర్యంలో రక్షించబడిన తిరుమల హిల్స్ పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అదే విధంగా పలుచోట్ల ఎదురవుతున్న ప్రాపర్టీ ట్యాక్స్ వ్యత్యాసాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ మణికొండ రోడ్ల గుంతల మరమ్మత్తులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. అత్యవసర మరమ్మత్తులు అవసరమైన రహదారుల వివరాలను అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు ప్రవీణ, జాయింట్ సెక్రటరీలు శంకర్ దేవ్, కృష్ణకుమార్, ఈసీ సభ్యులు డాక్టర్ పి.అవినాష్, డి.శ్రీనివాస్రెడ్డి, రామయ్య, ఎరన్న, ఎస్వీఎస్‌ఎన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.